ఈ వారం శృంగార కథ

# మల్లెలు పూసే వేళ

## వి. ఎస్. ఆర్. మూర్తి

అది మల్లెలు పూసే వేళ.

కోయిలలు కమ్మగా గొంతెత్తి పాడేవేళ.

తెంతెం వారేవేళ.

ఆవేళలో ఎక్కణ్ణుంచో రిథమిక్‌గా వస్తూంది ఓ శబ్దం.

ఆ శబ్దానికి మోహన్రావ్‌కి నిద్రమెళుకువ వచ్చింది. ఎక్కడనుంచబ్బా ఈ సౌండ్. మళ్ళీ జాగ్రత్తగా వింటున్నాడు. ఎంత స్వీట్‌గా, ఎంతో లయబద్ధంగా వస్తోంది ఆ శబ్దం. బహుశా పక్కవాటాలోంచి అయివుంటుందిట రజనీ ఆమె భర్త. ఎంత అదృష్టవంతులుట కొత్త దంపతులు. మంచి టైము కనిపెట్టి ప్రకృతి వడిలో మానవులు అలిసి నిద్రించే వేళ వాళ్ళిద్దరూ శృంగారంలో మునిగి తేల్తూన్నారు. బహుశా ఆ వాటా పక్కసందులో ఓ వేపచెట్టుంది ఆ చెట్టు కింద ఆ చల్లటి వాతావరణంలో వీళ్ళిద్దరూ ఇంక ఊహించలేకపోయాడు మోహన్రావు.

పక్కగా భార్య అరుంధతి మొద్దు నిద్రపోతోంది. ఫ్యానుగాలికి ఆమె పమిట పక్కగా జారివుంది. ఉచ్ఛ్వాసా నిశ్వాసాలకి ఆమె వక్షోజాలు వెండి కొండల్లా ఎగిరెగిరిపడుతున్నాయి. ఆమె ముంగురులు గాలికి ఎగిరి కళ్ళని తుమ్మెదలల్లే తాకుతున్నాయి.

నెమ్మదిగా ఆమె నడుం మీది ముడుతలో చెయ్యివేసి తన వేపుకి తిప్పుకున్నాడు.

'అబ్బ ఏమిటండీ ... బంగారం లాండి నిద్ర పాడుచేస్తున్నారు ఎప్పుడూ అదే ధ్యాసేనా... రాత్రి అయిందిగా' అంది ఆమె నిద్రకళ్ళతో. అమె మళ్ళీ అటు తిరిగిపడుకుంది.

మోహన్రావ్‌కి నిద్రపట్టడం లేదు ఎంత ప్రయత్నించినా.

'దప్...

దప్...టక్...టక్...జర్...జర్...జర్...''

ఎంతో రిథమిక్‌గా వస్తూంది ఆ శబ్దం నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ. ఓసారి నెమ్మదిగా... ఓ సారి స్పీడుగా... ఓ సారి బలంగా... మరీ బలంగా ... ఓ సారి పూర్తిగా ఆగిపోతోంది... కాస్సేపాగి మళ్ళీ మొదలు.

మోహన్రావు కళ్ళుతెరిచాడు. పక్కని పూలరథం లాంటి భార్య. అతన్ని వళ్ళు తిమ్మిరెక్కుతోంది. నరాలు బిగుసుకుంటున్నాయి. రక్తం వేడెక్కి శరీరం కాల్తోంది.

ఒక్క ఉదుటున భార్య భుజం మీదచెయ్యివేసి తనవేపుకు లాక్కున్నాడు. మొహం తనవేపుకు తిప్పుకుని ఆమె పెదవుల్ని ముంబించేడు. గులాబీ మొగ్గల్లాంటి ఆమె బుగ్గల్ని కొరికివదిలేడు.

'అబ్బ ఏమిటండీ గోల... రాత్రి తెల్లార్లూ నిద్రలేకుండా చేసింది చాలక ఇపుడే కాస్త నిద్ర పట్టేవేళ ప్లీజ్ పడుకోండి. అతన్ని బతిమాలుతోంది అరుంధతి. కాని అతను వదల్దం లేదామెను.

'చూడు అరూ ఆ చప్పుడు చూడు ఇందకాట్నించీ వస్తూంది ఎక్కణ్ణుంచో... ఆమె ని రెచ్చకొట్టడం కోసం ప్రయత్నిస్తున్నాడు అతను.

'అవునండీ ఎవరో ఏదో చప్పుడు చేసుకుంటుంటారు మనకెందుకండీ... మీకూ అయిందకా రాత్రి నిద్రపోండీ' అతన్ని ప్రాధేయపడ్తోంది. కాని ఆమెను అతను వదిలేలా లేడు. ఆ చప్పుడు వింటూన్న కొద్దీ అతనిలో రక్తం మరుగుతోంది... కోరిక ఉరకలు వేస్తోంది. ఏవేవో మూలుగులు, ఏవో గుస గుసలు ప్రక్క వాటాలోంచే సందేహంలేదు. ఇంక ఆగే స్థితిలో లేడు అతను.

పిరమిడ్లలాంటి అరుంధతి పిరుదల మీద బలంగా కాలేసి తన పక్కకి త్రిప్పుకున్నాడు అతను. మెరుస్తోన్న ఆమె చెంపల్ని చేతిలోకి తీసుకుని గాఢంగా ఆమె కంఠం మీద ముద్దు పెట్టుకున్నాడు.

ఇంక ఆమెకు తప్పేట్టు లేదు. అతను తేలిగ్గా వదిలే రకం కాదు. వద్దంటే మానే రకం కాదు.

ఆ శబ్దం వింటూంటే క్రమేపీ ఆమెకి నిద్ర దూరమయింది. భర్త చేసే చిలిపి పన్లకి ఆమెలో ఉద్రేకం చోటుచేసుకుంది. ఆమె నెమ్మదిగా పువ్వులా విచ్చుకుంది. క్షణంలో ఆమెను ఆక్రమించుకున్నాడు అతను. పారిజాత పుష్పంలోని తేనెలా ఆమెని అతను జుర్రుకుంటున్నాడు. ఆ శబ్దం వింటూ అతను పిచ్చివాడిలా రెచ్చిపోయాడు. ఓ అరగంటసేపు స్వర్గం అంచులకి చేరుకుని క్రిందికి జారిపోయేడు. మరుక్షణంలో నిద్ర పట్టేసిందతనికి ఘాడంగా.

పాలవాడి కేకతో పనిమినిషి అరుపుల్తో నిద్రమెళుకువ వచ్చింది అరుంధతికి మరి కాసేపట్లో.



లేచి చీరా జాకెట్టు సరిచేసుకుంటూ మంగళసూత్రాలు కళ్ళకద్దుకుంది. భర్త మొహం కేసి చూసింది. చంటిపిల్లవాడిలా నిర్మలంగా నిద్రపోతున్నాడు. 'ప్చ్ దీనికోసమే కదా ఇంత ఆరాటం' అనుకుని అతన్కి పైకంటూ దుప్పటి కప్పి గదిలోంచి బయటకు నడిచింది.

పాలుపోయించుకుని మూత పెట్టి బ్రష్ మీద పేస్ట్ వేసుకుని పెరట్లోకి వెళ్ళింది పంపు దగ్గరికి అరుంధతి.

ఏదో చప్పుడవుతూంటే అటు చూసింది ఆమె. ఆమె నవ్వాపుకోలేక పోయింది. వెంటనే ఇంట్లోకి పరుగెట్టి భర్తనులేపింది.

లెండి లెండి మీకో వింత చూపిస్తాను అని అతన్ని చెయ్యిపట్టుకుని దొడ్డి గుమ్మంలోకి తీసుకెళ్ళింది.

అతను కళ్ళు నులుపుకుంటూ చూస్తున్నాడు. 'ఏమిటి'అని

'అటు చూడండి నన్ను చంపుకుతిన్నారుగా రాత్రి తెల్లవార్లూను... తెల్లవారు ఝామునంతకన్నాను ఏదో చప్పుడు ఏదో చప్పుడని నా ప్రాణం తోడేసారు. ఒంట్లో ఓపికంతా గుంజుకున్నారు అంది ఆ దృశ్యం చూపిస్తూ అరుంధతి.

మోహన్రావు అటువేపు చూసి తెల్లబోయాడు. ఏమీలేదు. దొడ్లో అవుట్ హౌస్‌లో ఉండే ఆమె తెల్లవారు ఝామునే లేచి బావి దగ్గర బండ మీద బట్టలు ఉతుక్కుంటోంది ఎంతో రిథమిగ్గా!

